క్లుప్తంగా

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి


విద్యార్థులతో కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి : విద్యార్థులకు నాణ్యమైన భోజ నం అందించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం మండలంలోని కేసారంలో గల ప్రాథమిక పాఠశాలలను తని ఖీ చేశారు. గణితంలో తప్పులు లేకుండా వి ద్యా ర్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం గ్రామంలో నిర్మా ణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు.

చర్య తీసుకోవాలని వినతి

భువనగిరి : లంబాడీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తుడం దెబ్బ నాయకుడు అరుణ్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ లంబాడీ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్‌నాయక్ శుక్రవారం డీసీపీ అక్షాంశ్ యాదవ్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట సమితి రాష్ట్ర కార్యదర్శి మోహన్ నాయక్ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, నాయకులు రమేష్ నాయక్, విద్యార్థి సంఘంనాయకులు అరుణ్ నాయక్, కృష్ణ,దేవేందర్, సుధాకర్, శంకర్, భాస్కర్, శివ, మహేష్, హరి ఉన్నారు.

చెరువు కట్టకు గండి కొట్టిన వారిని శిక్షించాలి


చెరువు కట్టకు పడిన గండి

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలోని కొత్త చెరువు కట్టకు గండి కొట్టిన వారిని కఠినంగా శిక్షించాలని పలువురు ఆరెగూడెం రైతులు శుక్రవారం నీటి పారుదల శాఖ ఈఈ కి వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని కొత్త చెరువు నిండే స్థాయికి చేరుకుందని కొంతమంది వ్యక్తులు చెరువు కట్టకు గండి కొట్టడంతో నీరంతా వృథాగా పోతుందని వాపోయారు. ఈ విషయంపై చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, చెరువు కట్టకు గండి కొట్టిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు డీఈ రాజవర్ధన్‌రెడ్డి వివరణ ఇచ్చారు.

పరిమిత వేగంతో బస్సులు నడపాలి

భువనగిరిటౌన్ : పట్టణ పరిధిలో ఆర్టీసీ బస్సులను పరిమిత వేగంతో నడపాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సలీం అన్నారు. శుక్రవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో డీవైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సులు పట్టణ పరిధిలో వేగంగా నడపడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు షేక్ రియాజ్, యండి. సాజిద్, దయ్యాల నవీన్, హరీష్, నేహాల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరీ పిరమిడ్ ధ్యాన మందిర వార్షికోత్సవం


మాట్లాడుతున్న పూల లత

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరీ పిరమిడ్ ధ్యాన మందిరం వార్షికోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో యోగ గురువు పూల లత మార్కండేశ్వరస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు సీత సత్యనారాయణ, పద్మ బ్రాహ్మ పురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రుద్ర పాండురంగశాస్త్రి, పిరమిడ్ మాస్టర్లు కేశవరాజు, లక్ష్మి, శంకర్, స్వామి, పుప్పాల నాగేశ్వర్, జంగం ప్రభాకర్‌రెడ్డి, కటకం తుకారాం, తండ వెంకటేశం, శ్రీనివాస్, దుర్వాసులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

అడ్డగూడూరు : మండలంలోని డి.రేపాక గ్రామానికి చెందిన మార్లేని సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి పెద్ద కుమారుడు నరేష్‌ను శుక్రవారం 2014–15 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పరామర్శించి రూ.11వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిప్పలపల్లి మహేష్, మోల్కపురి నరేష్, మార్లేని శ్రవణ్, శీలం సంపత్, గోలుసుల సతీష్, చిప్పలపల్లి రవివర్మ, గొలుసుల వినోద్, చిప్పలపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెపహాడ్‌లో సుంకరి అంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్‌రెడ్డి సహకారంతో మృతురాలి కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాలె మల్లేశం, గజెల్లి శంకరయ్య, మిర్యాల బీరయ్య, కొత్తపెల్లి పెంటయ్య, అల్లంశెట్టి పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

చెరువంతా గుర్రపు డెక్క

భూదాన్‌పోచంపల్లి : మండలం పిలాయిపల్లి పరిధిలోని తాళ్ల చెరువంతా గుర్రపు డెక్కాతో నిండింది. దీంతో చెరువు కాస్తా పచ్చగా పంటపొలాన్ని తలపిస్తోంది. చెరువంతా గుర్రపుడెక్క విస్తరించడంతో చెరువులోని చేపలకు తగిన ఆక్సిజన్ అందక మృతి చెందుతున్నాయని మత్స్యకార్మికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చెరువులోని గుర్రపు డెక్కను తొలగించాలని మత్స్యకార్మికులు కోరుతున్నారు.


గుర్రపు డెక్కతో నిండిన పిలాయిపల్లి తాళ్ల చెరువు

అసంపూర్తిగా ప్రహరీ

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ, ఆర్చ్ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. 2023 అక్టోబర్‌లో కళాశాల ప్రహరీ, ఆర్చ్ నిర్మాణ పనులకు డీఎంఎఫ్ నుంచి రూ. 10లక్షలు మంజూరయ్యాయి. పనులు ప్రారంభించి రెండేళ్లు అవుతున్న ఇంకా అసంపూర్తిగానే మిగిలిపోయాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు పూర్తి చేయించాలని పలువురు కోరుతున్నారు.


అసంపూర్తిగా ఉన్న కళాశాల ఆర్చి, ప్రహరీ

బీసీ రిజర్వేషన్లలో జాప్యంపై నిరసన

భువనగిరిటౌన్ : బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలులో జరుగుతున్న కుట్రలను నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. అనంతర బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకుల దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త నరసింహ స్వామి మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్లను అడ్డుకునేందుకు కుట్ర జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు సాబన్ కార్ వెంకటేష్, గాజుల క్రాంతి కుమార్, ఎరుకల వెంకటేష్ గౌడ్, వడిచర్ల కృష్ణ యాదవ్, నాయకులు పిట్టల బాలరాజ్ ముదిరాజ్, శివకుమార్ రజక, రత్న రాజు వంజరి, రామకృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

మోత్కూరు : బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలులో జరుగుతున్న కుట్రలను నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకుడు కలిమెల నర్సయ్య, నియోజకవర్గ ఇన్‌ఛార్జి అనంతుల దేవాన్‌జీ గౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు మర్రి కమల్‌నాథ్, పురుగుల యాదగిరి, సూరారం రాజు, బాలెంల నరేష్, జోగు ఉప్పలయ్య, గూడెపు నరేష్, ఎం.లక్ష్మయ్య పాల్గొన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల జీఓ అమలు కాకపోవడానికి, స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ నిలిచి పోవడానికి బీజేపీ కారణమని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ఆరోపించారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆయన వెంట సీపీఎం మండల నాయకులు దడిపల్లి ప్రభాకర్, కురుమేటి యాదయ్య ఉన్నారు.

బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు కుట్ర

వలిగొండ : బీసీ రిజర్వేషన్ల అమలు జరగకుండా హైకోర్టు స్టే ఇవ్వడం వెనక బీజేపీ కుట్ర చేసిందని ఆరోపిస్తూ బీసీ సంఘాలు, కాంగ్రెస్ పార్టీ, సీపీఎం, సీపీఐ, బీఎస్పీ ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, బీఎస్పీ జిల్లా నాయకులు గుండు కృష్ణ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, నాయకులు చెరుకు శివయ్య, చిలుగురి సత్తిరెడ్డి,బత్తిని సహదేవ్, దుబ్బ దానయ్య, పల్లెర్ల రామచందర్, నలిగంజి బిక్షపతి,రాపోలు పవన్ కుమార్, గర్దాసు నరసింహ, శీలం స్వామి,బత్తిని లింగయ్య, బత్తిని రవీందర్ ,కొండూరు భాస్కర్,లింగస్వామి,బత్తిని నగేష్ తదితరులు పాల్గొన్నారు.


రాజాపేట : ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలుపుతున్న బీసీ సంఘాల నాయకులు


భువనగిరిటౌన్ : బీసీ వ్యతిరేక శక్తుల దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు


వలిగొండ : రాస్తారోకో చేస్తున్న బీసీ సంఘాల నాయకులు

బీసీ రిజర్వేషన్లు ఒక్క శాతం తగ్గిన ఊరుకోం

రాజాపేట : బీసీ రిజర్వేషన్లు ఒక్క శాతం తగ్గిన ఊరుకోమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్ అన్నారు. జీఓ నంబర్ 9పై హై కోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు సట్టు తిరుమలేష్, భాస్కర్ గౌడ్, దాచపల్లి రాజు, సూరారం వెంకటేశం, బీరయ్య, కాకల్ల నవీన్, గౌర బక్కులు, వస్పరి సుధాకర్, ఉప్పలయ్య గౌడ్ పాల్గొన్నారు.

బీసీలను మోసం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్

ఆత్మకూరు(ఎం): బీసీలను రేవంత్ రెడ్డి సర్కార్ మోసం చేసిందని మాజీ జెడ్పీటీసీ, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ కులాల సమితి ప్రధాన కార్యదర్శి పూర్ణచందర్ రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ హేమలత, నాయకులు భిక్షపతి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కొరటికల్ గ్రామంలో..

బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించే జీఓ నంబర్ 9పై హైకోర్టు స్టే విధించినందుకు నిరసనగా శుక్రవారం మండలంలోని కొరటికల్ గ్రామంలో బంద్ పాటించారు. విద్యా, వ్యాపార సంస్థలను బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గాడిపల్లి ఉదయ్‌కుమార్, లగ్గాల నరహరి, రాగటి సురేష్, నాగుల నరేష్, రాగటి స్వామి, కోల గణేష్ పాల్గొన్నారు.

బీసీలకు తీరని అన్యాయం

యాదగిరిగుట్ట: బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు కళ్లెం కృష్ణ అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణంలో బీసీ హక్కుల సాధన సమితి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్ని బీసీ సంఘాలు సమైక్యంగా రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటాలను ఉధృతం చేయాలన్నారు. ఈ సమావేశంలో అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మహేందర్, బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు పాకాలపాటి రాజు, ప్రధాన కార్యదర్శి అనంతుల నరసింహ, గుండ్లపల్లి మహేష్, క్రాంతి, సంపత్ పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు

మోత్కూరు : బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని బీజేపీ పట్టణ మాజీ అధ్యక్షుడు పోచం సోమయ్య విమర్శించారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలనే జీఓ నం. 9 విడుదల చేసి బీసీలను మోసం చేసిందన్నారు. ఆయన వెంట బిజెపి పట్టణ కార్యదర్శి అన్నెపు సత్యనారాయణ, జినుకల దశరథ, నాయకులు ముత్తినేని తిరుమలేష్, శ్రీధర్ గౌడ్ ఉన్నారు.

బీసీల రిజర్వేషన్లను అడ్డుకోవద్దు

ఆలేరురూరల్ : బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలును అడ్డుకోవద్దని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పేరపు రాములు అన్నారు. శుక్రవారం ఆలేరు మండలం మంతపురిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్‌లో బీసీ రిజర్వేషన్లు చేరిస్తే న్యాయపరమైన అవరోధాలు ఉండేవి కావన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రె ఎల్లయ్య, కొరుటూరి బిక్షపతి, వీరాచారీ, శ్రీనివాస్, సిద్దులు, పేరపు స్వామి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

భూదాన్‌పోచంపల్లి : స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన పావిరాల లత మహేందర్ యాదవ్‌తో పాటు బీఆర్‌ఎస్ నాయకులు పావిరాల దయాకర్, శ్రీను, బందారపు రాజశేఖర్, కందాల వంశీలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు పానుగంటి లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని జాలు కాలువకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు, వడ్డెర సంఘం అధ్యక్షులు ఆలకుంట్ల యాదగిరి, మాజీ వార్డు సభ్యులు ఆలకుంట్ల నరసింహ, ఆలకుంట్ల మహేష్, సీపీఎం నాయకులు రాపోలు కృష్ణ ,రాపోలు శేఖర్ లు శుక్రవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో నూతి రమేష్, నరేందర్ రెడ్డి, అంబాలా నరేందర్, సారాజి కృష్ణ, ఎస్ కె చాంద్ పాషా, బద్దెల రాజ్ కుమార్, మద్దెల కుమార్, కళ్లెం యాదగిరి, జడిగే వెంకటేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం


భువనగిరి : మాట్లాడుతున్న మాదవిలత

భువనగిరి : మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలో గల సహృదయ వయోవృద్ధుల ఆశ్రమంలో శుక్రవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాధవిలత మాట్లాడారు. న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా మానసిక వికలాంగులకు న్యాయ సహాయం అందించేందుకు కృషి చేస్తుందన్నారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రీతి స్వరూప్,డాక్టర్లు యామిని, మురళి, సఖి కేంద్రం సభ్యులు, ఆశాలు, సిబ్బంది పాల్గొన్నారు.

మానసిక ప్రశాంతత అవసరం

రామన్నపేట : సంపూర్ణ ఆరోగ్యానికి మానసిక ప్రశాంతత అవసరమని రామన్నపేట సీనియర్ సివిల్ కోర్టు జడ్జి బి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష అన్నారు. శుక్రవారం కోర్టు ఆవరణలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఏ మజీద్ అధ్యక్షతన జరిగిన సదస్సులో న్యాయవాదులు రామదాసు, స్వామి, రమేష్ లీగల్ సెల్ సభ్యులు గణేష్, శ్రీశైలం పాల్గొన్నారు.

జస్టిస్ గవాయ్‌పై దాడిని ఖండించాలి

భువనగిరిటౌన్: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడిని ఖండించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్ అన్నారు. శుక్రవారం జగ్జీవన్‌రామ్ భవనంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా స్థాయి సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13న కలెక్టరేట్ కార్యాలయం, 17 న తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 22న హైదరాబాద్ జరిగే మహాధర్నాలో ప్రజా సంఘాల నాయకులు, ప్రజాస్వామిక వాదులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామిమాదిగ, దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు బట్టు రాంచంద్రయ్య , ఇటుకల దేవేందర్, శివశంకరిమాదిగ రామస్వామిమాదిగ మైలారం జంగయ్యమాదిగ నరసింహారావు , రవి, రాములు, రాజు, నరేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బిర్రు మహేందర్

విద్యార్థుల సమయానుకూలంగా బస్సులు నడపాలి

ఆలేరురూరల్ : విద్యార్థుల సమయానుకూలంగా రాజపేట నుంచి కొలనుపాక, ఆలేరు మార్గాల్లో బస్సులు నడపాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు శుక్రవారం కొలనుపాక రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల సమయానికి బస్సులు లేకపోవడంతో పిల్లలను ప్రైవేటు వాహనాల్లో పంపించాల్సి వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జంగ ఎల్లయ్య, జంగ యాదగిరి, జూకంటి శ్రీనివాస్, శ్రీశైలం, ఉమారాణి, బిక్షపతి, రాజమ్మ, తమ్మిడి జ్యోతి, స్వామి, గణేష్, రఘునాద్, పుప్పాల నర్సయ్య, సంధ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కొలనుపాక రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


ఆలేరురూరల్ : కొలనుపాకలో నిర్వహించిన పోషణ మాసోత్సవంలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు

ఆలేరురూరల్ : పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని సీడీపీఓ రేఖల స్వరాజ్యం అన్నారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శుక్రవారం పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉమా రాణి, రమణకుమారి, జంగమ్మ జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మధరమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చౌల్ల రామారం అంగన్‌వాడీ కేంద్రం- 1లో పోషకాహారం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పద్మ, సబిత, ఏఎన్ఎం లలిత, అంగన్‌వాడీ టీచర్ నిరీక్షణ పాల్గొన్నారు.


అడ్డగూడూరు : సమావేశంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మధురమ్మ

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషక పదార్థాలు తల్లిపాలు విశిష్టత అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శోభారాణి, ఆయా పద్మ పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

ఆలేరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టీఏపీఆర్పీఏ) ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఏఓ జగన్ మోహన్‌ప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ 2024 మార్చి 31 తర్వాత, అంతకుముందే ఉద్యోగ విరమణ పొందిన కొందరికి పెన్షన్ బెనిఫిట్స్ చెల్లించలేదన్నారు. ఆర్థిక శాఖ అధికారులు కొందరు లంచాలు తీసుకొని కొందరికి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కడారి రమేష్‌బాబు, బొమ్మకంటి బాలరాజు, నాయకులు మాటూరి బాలేశ్వర్, బిక్షపతి,మల్లయ్య, రామకృష్ణారెడ్డి, అంబేడ్కర్, సుధాకర్‌రెడ్డి పలువురు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

వలిగొండ : పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు గంజి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడిగా సాయిని యాదగిరి, అధ్యక్షుడిగా గంజి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా దొంత శ్యామ్ సుందర్, కందగట్ల వెంకటేశం. ప్రధాన కార్యదర్శి రచ్చ సంతోష్, కోశాధికారి నామాల జగన్మోహన్, సహాయ కార్యదర్శి ఎక్కలదేవి శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శి యలగందుల లెనిన్, కమిటీ సభ్యులుగా పెండెం విగ్నేష్ , గంజి ఉపేందర్, గర్దాస్ మనోహర్, బడుగు లింగస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో బడుగు సత్యనారాయణ, గంజి నారాయణ, దొంత శంకరయ్య, అయిటిపాముల ప్రభాకర్, కుమార్, గంజి బాల్ నర్సింహ నర్సింహ, భాస్కర్ పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

భువనగిరి : దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని కేసారం గ్రామంలో జరిగిన వికలాంగుల హక్కుల జాతీయ వేదిక గ్రామ శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు నామినేటెడ్ పోస్టులను ఇవ్వాలన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు నెలకు రూ. 6వేల చొప్పున పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు బ్యాంకుల ద్వారా ఎలాంటి షరతులు లేకుండా 100 శాతం సబ్సిడీతో రూ. 10లక్షల వరకు రుణాలు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పథకంలో వికలాంగులకు 200 రోజులు పని కల్పించి రోజుకు రూ. 600 చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ జిల్లా కోశాధికారి కొత్త లలిత, గ్రామ శాఖ అధ్యక్షురాలు సురువు సరిత, కార్యదర్శి రచ్చ అశోక్, బాలమణి, ఉప్పలయ్య, సుధా,కౌసల్య, పోచమ్మ, యాదమ్మ, బిక్షపతి పాల్గొన్నారు.

సకాలంలో వేతనాలు చెల్లించాలి


నిరసన తెలుపుతున్న వైద్య ఉద్యోగులు

రామన్నపేట: వైద్య ఉద్యోగులకు ప్రతి నెల ఒకటవ తేదీన వేతనాలు చెల్లించాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రావీటి సతీష్ కోరారు. శుక్రవారం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్య ఉద్యోగులు, సిబ్బంది ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో వేతనాలు అందక పోవడంతో అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు అందక ఇల్లు గడవని పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు. ఇప్పటికైనా స్పందించి ప్రతి నెల ఒకటవ తేదీన వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు దేవేందర్, నవీన్‌సింగ్, రజని నర్సింగ్ సూపరింటెండెంట్ రాణి ఉద్యోగులు శ్రీనివాస్, ఉదయ్‌రాజ్, వాసంతి, సుశీల, వసంత, మారమ్మ, సునీత, భూపాల్, శ్యామల, రాధ పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తాం

మోత్కూరు: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని త్వరలోనే మోత్కూరు నాగార్జున రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని ఆ సంఘం చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. రైతు సేవా సహకార సంఘం పరిధిలో మోత్కూరు, అనాజిపురం, పాడిచేడు, దత్తప్పగూడెం, ఆత్మకూరు(ఎం) మండలం ఖప్రాయలపల్లి, రహీంఖాన్‌పేట గ్రామాల్లో కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కళ్లల్లో ధాన్యాన్ని ఆరబోసి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కీమ్‌కు సంబంధించిన బకాయిలు విడుదల చేయాలి

బొమ్మలరామారం : బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద పాఠశాలలకు చెల్లించాల్సిన బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు డిమాండ్ చేశారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బకాయిలు విడుదల చేయకపోవడంతో వేల సంఖ్యలో దళిత, గిరిజన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాహుల్, జగన్ నాయక్, శ్రీకాంత్, రాజేష్, నగేష్, జగన్, కుమార్ పాల్గొన్నారు.

మెయింటనెన్స్ బిల్లులు ఇప్పించాలని వినతి

రామన్నపేట : ఉపాధి హామీ పథకం కార్యాలయం ఆఫీస్ మేయింటనెన్స్ బిల్లులు ఇప్పించాలని కోరుతూ ఏపీఓ పి.వెంకన్న శుక్రవారం ఎంపీడీ ఓ రాములుకు వినతిపత్రం అందజేశారు. గతేడాది ఏప్రిల్ నుంచి బిల్లులు రాకపోవడం వల్ల తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి

మోటకొండూర్: విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి చెందిన ఘటన మండలంలోని నాంచారిపేట గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. గ్రామస్తుల తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పైళ్ల సుధాకర్‌రెడ్డి తన పాడి ఆవును వ్యవసాయ బావి వద్ద మేపుతుండగా ప్రమాదవశాత్తు సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలింది. దీంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది.

తొమ్మిదవ తరగి విద్యార్థిని అల్పాహారం అందజేత

మోత్కూరు: మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు శుక్రవారం అదే పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ఎం.యశస్విని తన జన్మ దినాన్ని పురస్కరించుకుని అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు అరవిందరాయుడు, రాంప్రసాద్, ఉప్పలయ్య, అశోక్, విద్యా వాలంటీర్ ప్రణతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం

చౌటుప్పల్ : ప్రజా సమస్యల సీపీఎం నిరంతరం పోరాటం చేస్తుందని ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రంగారెడ్డి స్మారక భవనంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు ఎండి.పాష, బండారు నర్సింహ, దాసు, ధర్మయ్య, శ్రీను, ధర్మారెడ్డి, స్వామి, మల్లేషం, ఈదయ్య, జంగయ్య, అంజిరెడ్డి, రాములు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

గుండాల : మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలికలకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోషణ మాసంలో భాగంగా మీ ఆహారం, మీ పెరుగుదల అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఓ విజయలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీమ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ గుడ్డు దినోత్సవం

రాజాపేట : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలో శుక్రవారం ప్రపంచ గుడ్డు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోడి గుడ్డుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ వేణుప్రసాద్, నాగరాజు, శ్రీకాంత్, నంద కృష్ణ తదితరులు పాల్గొన్నారు.